## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్ టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలాలు, జిల్లాలు, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO.TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

సోమవారం, ఆగష్టు 04 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 290


## హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ కీలక ప్రకటన

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరిగిన "తెలంగాణ క్రీడా సదస్సు"లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమైన ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025'ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ యువత ప్రపంచ స్థాయిలో పోటీ పడాల్సిన అవసరం ఉంది. సరైన స్పోర్ట్స్ పాలసీ లేకపోవడం వల్లే యువత మాదకద్రవ్యాల వంటి వ్యసనాల్లో చిక్కుకుంటోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుందని సీఎం స్పష్టం చేశారు. స్పోర్ట్స్ పాలసీలో కీలక అంశాలు. ఈ స్పోర్ట్స్ పాలసీ పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో రూపుదిద్దుకుందన్నారు. దేశ, రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, స్పోర్ట్స్ యూనివర్సిటీలు నడిపిన అనుభవజ్ఞులు, కార్పొరేట్ రంగ నిపుణులతో కూడిన ప్రత్యేక తెలంగాణ స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. "పాత మైదానాలు పెళ్లిళ్లకు వేదికలుగా మారిపోయిన దుస్థితికి ఇక



ముగింపు ఉంటుంది. స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌తో స్పోర్ట్స్ యూనివర్సిటీలు, అకాడమీలు ఏర్పాటు చేస్తాం" అని ప్రకటించారు. ఇప్పటికే తెలంగాణ రైజింగ్ %-% 2047 విజన్ డాక్యుమెంట్ లో క్రీడల కోసం ప్రత్యేక అధ్యాయాన్ని చేర్చినట్టు చెప్పారు. హైద రాబాద్ పుట్టిన దిగ్గజ క్రీడాకారులు అజారుద్దీన్, రవితాం, వీవీఎస్ లక్ష్మణ్, సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తి శర్మ వంటి వాళ్లను గుర్తుచేస్తూ వారి ప్రస్థానాన్ని ప్రేరణగా పేర్కొన్నారు. 2026లో జరిగే ఖేలో ఇండియా గేమ్స్‌ను తెలంగాణలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు సీఎం తెలిపారు. ఈ సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరి, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ అభినవ్ బింద్రా, రాష్ట్ర క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పలు అంతర్జాతీయ క్రీడా సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకుంది.

## సీఎం రేవంత్ రెడ్డి

### 50సార్లు ఢిల్లీ వెళ్లారు తెలంగాణ పాలిటిక్స్‌లో దుమ్ముదుమారం

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఎక్స్‌లో ఒకటి నుంచి 50 వరకు అంకెలు వేసి.. ఇవి కేవలం సంఖ్యలు కావు సీఎం రేవంత్ ఢిల్లీ టూర్ల వివరాలు అని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనల్లో రేవంత్‌రెడ్డి అర్ధశతకం సాధించారని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలతో తెలంగాణకు ఏం ప్రయోజనం చేకూరుతుందని ప్రశ్నించారు. 20 నెలల పదవీకాలంలో రేవంత్‌రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లారని.. తెలంగాణకు మాత్రం సాధించిందేమీ లేదన్నారు. తెలంగాణకు పాలించే ముఖ్యమంత్రి కావాలి.. కానీ.. ఢిల్లీ యాత్రలు చేసే టూరిస్టు సీఎం కాదని కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్ ట్వీట్ తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హీట్ పెంచుతోంది. ఇక.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్లపై కేటీఆర్ కామెంట్స్‌కి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ కలిసి తెలంగాణపై కుట్ర చేస్తున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. 20 నెలల రేవంత్‌రెడ్డి




పాలనతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి. ఢిల్లీ టూర్లలో ఉన్న జోష్.. ఆరు గ్యారెంటీల అమలులో ఎందుకు లేకుండా పోతుందని ప్రశ్నించారు. మరోవైపు తెలంగాణ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్. కేంద్రాన్ని నిలదీస్తూ నిధులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. మొత్తంగా%ా% సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలు తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ పెంచుతున్నాయి. రేవంత్ ఢిల్లీ టూర్లతో తెలంగాణకు జరిగే లాభం ఏం లేదని బీఆర్ఎస్ అంటుంటే.. ఆయన టూర్‌తోనే బనకచర్లకు బ్రేకులు పడ్డాయంటోంది కాంగ్రెస్..

## ఇండియా కూటమి కీలక భేటీ


### రాహుల్ నివాసంలో నేతలకు డిన్నర్- సమావేశ అజెండాపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ:** గత ఎన్నికల్లో 70 నుంచి 80 లోక్‌సభ స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేసిన మరుసటి రోజే (ఆదివారం) మరో విషయం వెలుగులోకి వచ్చింది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ తన నివాసంలో ఆగస్టు 7న (గురువారం) రాత్రి విపక్ష ఇండియా కూటమి నేతలకు డిన్నర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై విపక్ష నేతలు చర్చిస్తారని సమాచారం. బిహార్‌లో ప్రస్తుతం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ, మహారాష్ట్ర ఓటరు జాబితాలపై ఆరోపణలు, ఆపరేషన్ సిందూర్, భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తాను తప్పకుండా ఆగస్టు 7న జరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూఖ్ అబ్దుల్లా శనివారం రోజే వెల్లడించారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమిని గెలిపించేందుకే బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను చేపట్టారని ఆయన ఆరోపిం చారు. ఈ



అంశాలను సమావేశంలో తాను ప్రస్తావిస్తానన్నారు. బిహార్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లనే తిరిగి గెలిపించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారని ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. తనకు కూడా రాహుల్ గాంధీ నుంచి పిలుపు వచ్చిందని, ఆగస్టు 7న జరిగే సమావేశానికి హాజరవుతానని సీపీఐ నేత డీ రాజా చెప్పారు. సమావేశ ఎజెండా ఏమిటనేది ఇంకా తెలియదన్నారు. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు. ఆ అంశాలపై ఈసీ సమాధానాలు చెప్పాలి : ప్రియాంకా చతుర్వేదిబిహార్‌లో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలో లక్షలాది ఓటర్ల చేరికతో ముడిపడిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సమాధానాలు రావాల్సి ఉందని శివసేన (ఉద్ధవ్) నాయకురాలు ప్రియాంకా చతుర్వేది అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయంలో 45 లక్షల మంది ఓటర్లను ఎలా చేర్చారు? చివరి గంటలో ఓటరు జాబితాల నుంచి 70 లక్షల మంది ఓటర్లను ఎలా తొలగించారు? అనే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పాలని ఆమె కోరారు. ఈ అంశాలను ఆగస్టు 7న రాహుల్ గాంధీ నివాసంలో జరిగే భేటీలో ప్రస్తావిస్తామన్నారు. బిహార్‌లో ఓటరు జాబితాల నుంచి ఓటర్ల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారు? బిహార్‌కు చెందిన వలస కూలీల ఓట్లకు ఎందుకు ఎసరు పెడుతున్నారు? అనే అంశాలపై క్లారిటీ రావాల్సి ఉందని ప్రియాంకా చతుర్వేది చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి సహా ఏ అంశంపైనా జవాబుదారీగా పార్లమెంటుకు బదులిచ్చేందుకు కేంద్ర హోంశాఖ సిద్ధపడటం లేదన్నారు. భారత ప్రజల రక్తాన్ని పణంగా పెట్టి, కేవలం డబ్బుల కోసం పాకిస్థాన్‌తో టీమిండియా క్రికెట్ మ్యాచ్‌లకు మోదీ అనుమతించడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ వల్ల చోటుచేసుకున్న రక్తపాతాన్ని మరువరాదన్నారు.

## 10 వేలకుపైగా పోస్టులతో ఐబీపీఎస్ క్లర్క్ నోటిఫికేషన్ 21 వరకు దరఖాస్తులు




బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కోసం ప్రిపేరవుతున్న వారికి గుడ్‌న్యూస్. 10 వేలకుపైగా పోస్టులతో ఐబీపీఎస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 11 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 10,277 క్లర్క్ పోస్టుల భర్తీకికామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ కస్టమర్ సర్వీస్ అసోసియేట్‌ప్రకటన జారీ చేసింది. ఆగస్టు 21 వరకు దరఖాస్తులు స్వీకరించనుంది. ఆసక్తి, అర్హత కలిగినవారు అధికారిక వెబ్‌సైట్ దరఖాస్తు చేసుకోవచ్చు. రెండు దశల్లో (ప్రిలిమ్స్, మెయిన్స్) ఎంపిక పరీక్ష ఉంటుంది. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నది. తెలంగాణలో 261 పోస్టులు (ఎస్సీ-43, జనరల్-119) ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 367 ఖాళీలు (ఎస్సీ-61, ఎస్టీ-28, ఓబీసీ-84, ఈడబ్ల్యూఎస్-35, జనరల్-159) ఉన్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 1315, పోస్టులు ఉన్నాయి.

### ముందు వాటి గురించి తెలుసుకుంటే మంచిది

## ఏపీ మంత్రి లోకేష్‌కు పొన్నం కౌంటర్

**హైదరాబాద్:** బనకచర్ల అంశంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి లోకేష్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. నదీ జలాల వాడకం, మిగుల జలాలపై పూర్తి వివరాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. లోకేష్ చేసిన వ్యాఖ్యలు ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచే విధంగా ఉన్నాయని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. 'బనకచర్ల కోసం వరద నీరు తీసుకుపోతే లోకేష్ ప్రాంతీ యతత్వం రెచ్చగొడుతున్నారని అంటున్నారు. నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాల గురించి ఆయన ముందు తెలుసుకోవాలి' అని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ట్రిబ్యునల్స్ నిర్ణయం ప్రకారం.. తెలంగాణకు 967 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 531 టీఎం సీలు కేటాయించారని గుర్తు చేశారు. ఆ వాటా లు పూర్తి చేసుకున్న తర్వాతే వరద జలాల గురించి మాట్లాడాలని ఆయన సూచించారు. ఇది తెలియకుండానే ఏపీ ప్రజలను మభ్యపెట్టి తప్పుడు సమాచారం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను ఒక్క చుక్క కూడా వదిలి పెట్టబోమని ఆయన తేల్చి చెప్పారు. పొన్నం ప్రభాకర్ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై గౌరవం వ్యక్తం చేస్తూనే.. నీటికి సంబంధించిన అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొల్పడం మంచిది కాదని హితవు



పలికారు. రెచ్చగొట్టొద్దు లోకేష్ గారు.. అది మంచిది కాదు: మంత్రి పొన్నంవరద జలాలు సముద్రంలో కలవాలని ఎవరూ కోరుకోరని అన్నారు. నికర, మిగులు జలాలు ఉపయోగించుకున్న తర్వాత సముద్రంలో కలిసే నీటిని వాడుకోవడంలో మాకు అభ్యంతరం లేదన్నారు. కానీ, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా పూర్తి కాకముందే వరద జలాల పేరుతో ప్రాంతీయ అసమానతలు రెచ్చగొట్టడం సరికాదని అన్నారు. తమ రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల హక్కుల కోసం ఖచ్చితంగా మాట్లాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇక ఇదే అంశంపై మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదుల నీటి వాటాలు తేల్చిన తర్వాతే కొత్త ప్రాజెక్టుల గురించి చర్చ జరగాలని ఆయన అన్నారు. ఏపీ మంత్రుల ప్రకటనలను తాము పట్టించుకోమని తేల్చి చెప్పారు...

## రాబోయే 20 ఏళ్లకు

### సరిపడా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**కొల్లాపూర్ :** హైడల్ పవర్‌తో పాటు పంప్డ స్టోరేజ్‌తో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జెన్ కో, ట్రాన్స్ కో అధికారులతో కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరవై మూడు పాయింట్స్ ను గుర్తించి వాటి మీద సమగ్రమైన రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. జూరాలనుంచి పులిచింతల వరకు కృష్ణా మీద ఉన్న హైడల్ పవర్ ప్రాజెక్టులను సమీక్షించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అవసరం అయితే ప్రపంచ పేరుగాంచిన కన్సల్టెంట్ల సేవలను ఉపయోగించు కోవాలని ఆదేశించారు. సోలార్ ద్వారా పగలు జరిగే ఉత్పత్తిని స్టోరేజ్ చేసి రాత్రివేళ ఉపయోగానికి అవసమైన సాంకేతికతను, దానికి అవసరమైన స్టోరేజ్ వ్యవస్థను రూపొందించి కోవాలన్నారు.



రాబోయే తరాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పర్యావరణ హితమైన పవర్ ను ఉత్పత్తి చేసి అందించాలన్నారు. రాష్ట్రంలో ఏటేటా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఇరవై ఏళ్లకు సరిపడా విద్యుత్తు ఉత్పత్తిని అందుకోవడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కోరారు. గ్రీన్ హైడ్రోజన్ , ఫ్లోటింగ్ సోలార్, రూఫ్ సోలార్ థర్మల్ పవర్ , పవన విద్యుత్తు, అణువిద్యుత్తు బ్యాటరీ స్టోరేజ్ ప్రత్యామ్నాయ విద్యుత్ వినియోగాన్ని ఎక్కువ మొత్తంలోఅభివృద్ధిచేసుకోవాలనిసూచించారు.

### కేసీఆర్, హరీష్‌రావు, ఈటలపై

## క్రిమినల్ చర్యలకు సూచన

**హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై అధికారుల కమిటీ ఆదివారం అధ్యయనం చేసి ంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు అధికారుల దృష్టికి వచ్చాయి. సమగ్ర వివరాలతో నివేదికను కేబినెట్ ముందు అధికా రుల కమిటీ ఉంచనున్నారు. అధికారుల కమిటీ నివేదికపై (సోమవారం) తెలంగాణ కేబినెట్‌లో చర్చించనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్ పాత్రపై పీసీ ఘోష్ కమిషన్ ఫోకస్ చేశారు. కేసీఆర్ నిర్ణయాలకు గుడ్డిగా ఆమోదం తెలిపి నట్లు కమిషన్ గుర్తించింది. సమగ్ర విశ్లేషణతో నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు అధికారుల కమిటీ. కాళేశ్వరం



ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగస్వామ్యమైన అందరి గురించి నివేదికలో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కేసీఆర్, హరీష్‌రావు, ఈటల పాత్రపై బాధ్యులందరిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలని పీసీ ఘోష్ కమిషన్ సూచించారు.

## ఈ నెల 5న ఢిల్లీలో

### ఈసీ కీలక భేటీ బీఆర్ఎస్ ప్రతినిధి బృందానికి ఆహ్వానం




**హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వా నం పంపింది. రాజకీయ పార్టీలతో ఎన్నికల సంఘం ఈ నెల 5న మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి హాజరు కావాలని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందానికి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ లేఖ పంపారు. అదే సమయంలో తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా సైతం బీఆర్ఎస్ అధినేతకు సమాచారం అందించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలోని ఉన్నత స్థాయి బృందం ఢిల్లీకి వెళ్లనున్నది. ఈ బృందంతో పార్టీ సీనియర్ నేతలతో పాటు, ప్రస్తుత ఎంపీలు, మాజీ ఎంపీలు సభ్యులుగా ఉండనున్నారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్షనేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బృందంలో సభ్యులు. సమా వేశంలో ప్రధానంగా ఎన్నికల సంస్కరణలు, వివిధ పార్టీలు సమర్పించిన వినతులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలున్నాయి. పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలోనే పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. బిహార్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రైవ్‌పై పెద్ద ఎత్తున దుమారం రేగుతున్నది. ఈ క్రమంలోనే ఈసీ సమావేశం నిర్వహించనుండడం గమనార్హం. ప్రస్తుతం సర్ అంశంపై ప్రతిపక్షం కాంగ్రెస్ సహా విపక్షాలన్నీ లోక్‌సభ, రాజ్యసభను స్తంభింపజేస్తున్నాయి.

## ఆపరేషన్ సిందూర్‌తో భారత్

### యుద్ధ రంగంలో కొత్త చరిత్రను లిఖించింది- వెంకయ్యనాయుడు

**హైదరాబాద్:** గచ్చిబౌలిలోని వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమిసియన్స్ ఆధ్వర్యంలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న త్రివిధ దళాలకు మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుద్ధ రంగంలో ఆపరేషన్ సింధూర్‌తో మన ఆర్మీ కొత్త చరిత్రను లిఖించిందని ఆయన అన్నారు. అంతేకాకుండా శత్రుదేశమైన పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్ళి మరీ ఉగ్రవాదులను మట్టుబెట్టి మన పౌరుషాన్ని చాటిచెప్పిందని ఆయన తెలిపారు. ఇండియాలో మళ్ళీ టెర్రరిస్ట్ చర్యలు ఉంటే.. అది యుద్ధంగానే పరిగణిస్తా మని భారత్ పాకిస్తాన్‌కు తేల్చి చెప్పిందని వివరించారు. తమ భూభాగంలోకి వచ్చే ధైర్యం ఎవరికి లేదని పాకిస్థాన్ ఇన్నాళ్లు అనుకునేది.. కానీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పాకిస్తాన్ లోపలికి చొచ్చుకు వెళ్లి.. వాళ్ల ఎయిర్‌బేస్‌లను నాశనం చేసిందని ఆయన అన్నారు. మన సైనికులు,




డిఫెన్స్ శాస్త్రవేత్తల వల్లే ఆపరేషన్ సింధూర్ సాధ్యం అయ్యిందని వెంకయ్య నాయుడు తెలిపారు. కేవలం మూడు దేశాలను తప్ప.. ప్రపంచంలోని అన్ని దేశాలను టెర్రరి జానికి వ్యతిరేకంగా భారత్ ఏకం చేసిందని ఆయన అన్నారు. ఇండియా ఎకానమీ పడిపో తుందని కొందరు అంటున్నారు. మన దేశ ఎకానమి పెరుగుతుందని వాళ్లకూ తెలిసి నప్పటికీ ఎదో మాట్లాడాలని ఇలా అంటున్నారు.

వాళ్లకు కూడా త్వ రలోనే అర్థం అవుతుంది మనం ఎక్కడున్నామో అని ఆయన అన్నారు. త్వరలోనే భారత్ వరల్డ్ లార్జెస్ట్ ఎకానమీగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

## టాలీవుడ్‌లో షూటింగ్స్ బంద్

**హైదరాబాద్, ఆగస్ట్ 03:** తెలుగు ఫిలిం ఫెడరేషన్ ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి అంటే.. సోమవారం నుంచి టాలీవుడ్‌లో షూటింగ్స్ నిలిపి వేయాలని నిర్ణయించింది. 30 శాతం మేర జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత కొంత కాలంగా టాలీవుడ్ కార్మిక సంఘాల ఫెడరేషన్‌కు తెలుగు ఫిలిం చాంబర్‌కు మధ్య జీతాల విషయంలో చర్చలు నడుస్తున్నాయి. ప్రతి మూడేళ్లకు ఒకసారి తమ జీతాలు పెంచాలని కార్మిక సంఘాల ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. అయితే మూడేళ్ల దాటినా జీతాలు పెంచకపోవడం పట్ల కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఆ క్రమంలో ఇటీవల తెలుగు ఫిలిం చాంబర్ తో ఆయా సంఘాల ఫెడరేషన్ ప్రతినిధులు పలు దఫాలుగా చర్చలు సైతం జరిపారు. తాము 30 శాతం పెంచలేమని.. కేవలం 7 నుంచి 8



శాతం వరకు మాత్రమే పెంచగలమని వారికి ఫిలిం చాంబర్ ప్రతినిధులు క్లియర్ కట్‌గా స్పష్టం చేశారు. ఫిలిం చాంబర్ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలను కార్మిక సంఘాల ఫెడరేషన్ ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో ఈరోజు తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ హైదరాబాద్‌లో సమావేశమైంది. ఈ సమావేశానికి సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌లకు చెందిన కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు.

# ప్రజలు వ్యక్తిగత, శారీరక ,పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.





**- వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది**
**-ఇప్పటివరకు జిల్లాలో మలేరియా కేసులు నమోదు కాలేదు,**
**- మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా ఆకస్మిక సందర్శనలు కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకుసూచించారు**

**మెదక్.. రామాయంపేట మండలం ఆగస్టు 3 మెదక్ టుడే న్యూస్** సైకిల్ పై 20 కిలోమీటర్ల ప్రయాణించి రామాయంపేట ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక సందర్శన కలెక్టర్ ఎలా వెళ్ళామనేది కాదు క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా, లేదా అనేది లక్ష్యం విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి కలెక్టర్ ఆకస్మిక సందర్శనలతో క్షేత్రస్థాయిలో ప్రగతి పాలనలో మెదక్ జిల్లా ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకున్నట్లయితే వ్యాధులు దరి చేరకుండా మంచి ఆరోగ్యం మన సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు ఆదివారం జిల్లా కలెక్టర్ దంపతులు సైకిల్ పై 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి రామాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్ కార్యాలయంలో సీసీ కెమెరాల ద్వారా నిగా పెట్టమన్నారు, వైద్యాధికారులు సిబ్బంది అందరూ కూడా సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటూ వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మలేరియా కేసులు నమోదు కాలేదని, తక్కువ మొత్తంలో నమోదైన డెంగ్యూ , ప్రమాద సాయి కేసులు ఎక్కడ లేవన్నారు, ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీళ్లు నిలువ లేకుండా చూసుకుంటున్నట్లయితే ప్రజలందరూ సురక్షితంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల తక్కువ మొత్తంలో ప్రసవాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగిందని తొందర్లోనే గైనకాలజిస్ట్ పోస్టును నింపి అధిక మొత్తంలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి అన్ని రకాల మౌలిక మౌలిక వసతులతో నిష్ణాతులైన వైద్య నిపుణులు సిబ్బందితో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయి అన్నారు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు రామా యంపేట ఆసుపత్రిలో వసతులపై ఆ దిశగా చర్యలు చేపడతామన్నారుఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు పాల్గొన్నారు

# శ్రావణ మాసం లో భక్తుల మొక్కులు







**పాపన్నపేట,ఆగస్టు,3,మెదక్ టుడే న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శ్రావణమాసం రెడోవారం ఆదివారం అలాగే విద్యార్థులు స్టూడెంట్ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పూల మొక్కలతో సుందరంగా అలంకరించారు.అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేశారు.వనదుర్గా దేవిగా శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చింది. భక్తుల రద్దీతో ఏడుపాయల కిటకిటలాడింది.

# రెసిడెన్షియల్ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలి

**- పరిశుభ్రం తోనే ఆరోగ్యం**
**- ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ పాటించాలి**
**- వంటగది నిరంతరం శుభ్ర పరచాలి**
**- వేడిగా ఉన్న పదార్థాలనే విద్యార్థులకు వడ్డించాలి**
**- ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థినులను గమనిస్తూ ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకోవాలి.**
**- నిర్వహణ అధికారులు కు, ఉపాధ్యాయులు కు సూచించిన**
**- కలెక్టర్ రాహుల్ రాజ్**






**మెదక్. హవేలీ ఘన్పూర్ మండలం ఆగస్టు 3 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ లలో కలెక్టర్ వెల్లడిఆదివారం కలెక్టర్ హవేలి ఘనపూర్ మండలం మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహణ తీరును పర్యవేక్షించారు. విద్యార్థులతో మాట్లాడారు. మెనూ బోర్డ్ ను పరిశీలిస్తూ భోజనం ఎలావుంది? మెనూ ప్రకారంగా పెడుతున్నారా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులందరు పాఠశాలలో ఉండాలని, 100 శాతం హాజరు నమోదు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యాపరంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగ పరచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.వంట శాలను సందర్శించి విద్యార్థుల కొరకు వండిన ఆహార పదార్థాలు పరిశీలించారు. స్టోర్ రూమ్ ను సందర్శించి నిల్వ చేసిన సరుకులను పరిశీలిస్తూ నాణ్యమైన సామగ్రిని తెప్పించుకోవాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.చదువులో చక్కటి తెలివితేటలు,ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని వారి సామర్థ్యాలకు పదును పెట్టి ఉత్తమ విద్యా బోధన అందించినట్లయితే భావి భారత పౌరులుగా సమాజం గర్వించే విధంగా ముందుకు పోతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో

**- మన స్నేహం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలి ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్**




**చేగుంట ఆగస్టు 3 మెదక్ టుడే న్యూస్** చేగుంట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా లైన్స్ మిత్రులందరూ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లైన్స్ మిత్రులందరూ ఒకరు నొకరు ఆప్యాయంగా పలకరించుకొని మన స్నేహం చిరకాలం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడున్న బిజీ లైఫ్ లో ఇలాంటి స్నేహితుల పలకరింపులు మనసుకు ఎంతో ఆత్మస్థైర్యాన్ని ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని ఇస్తాయని మన ఆరోగ్యానికి ఇలాంటి స్నేహపూర్వకమైన పలకరింపులు ఎంతో బలాన్నీ ధైర్యాన్ని ఇస్తాయని కొనియాడారు . క్లబ్ సభ్యులు మిత్రులందరూ ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని వారి యొక్క స్నేహాన్ని వెలువరించారు.ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షుడు లయన్ శంభుని శ్రీనివాస్,సెక్రెటరీ లయన్ పులబోయిన నాగరాజు,డిఎస్ లయన్ ద్యావ లింగమూర్తి, డిసి సిహెచ్ నర్సింలు, జోనల్ చైర్ పర్సన్ ఆకుల సుఖేందర్,ఫాస్ట్ ప్రెసిడెంట్ దాసోజు వీర బ్రహ్మం, బుర్కా నాగరాజు, సభ్యులు రజ నకు రామచంద్రం, లయన్ గోపి, దాలే అమరేందర్, తో దుపునూరి నాగరాజు, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి అవగాహన కల్పించాలి

**-మియాపూర్ నడిగడ్డతండాలో మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి** మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండలో డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మొక్కలు నాటి అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాల లో తెలంగాణ రాష్ట్రానికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇండ్ల నిర్మాణం, రైతులకు ఆర్థిక సహాయం ,రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరా మెరుగుదల, రైల్వే అభివృద్ధి , అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా , ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి ,బేటి బచావో బేటి పడావో , సుకన్య సమృద్ధి యోజన ,ఆయుష్మాన్ భారత్ పథకాలను తీసుకువచ్చిందని గుర్తు చేశారు.పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత కావున రాష్ట్ర పార్టీ సూచన మేరకు ప్రతి ఒక్కరూ తమ తమ బూత్ లలో అమ్మ పేరుతో చెట్టు నాటి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కరపత్రాల ద్వారా ఇంటింటికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి, మనోహర్, గుండె గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్ చందు, రత్నకుమార్, ఆంజనేయులు, శివరాజ్, సురేష్, శ్రీను, ప్రసాద్ , జిల్లా ,రాష్ట్ర నాయకులు ఓబీసీ మోర్చా, దళిత మోర్చా ,ఎస్టి మోర్చా, యువ మోర్చా, డివిజన్ పదాధికారులు పాల్గొన్నారు.

# మనస్థా పంతో యువకుడు మృతి



**చేగుంట ఆగస్టు 3 మెదక్ టుడే న్యూస్** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివ బహదూర్ తండ్రి బిందెశ్వర్ ప్రసాద్ తన ఇద్దరు కుమారులతో కలిసి గత ఐదు సంవత్సరాల నుండి చేగుంట మండలంలో గల సురానా వైర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు పనిచేస్తున్నాడు.తన పెద్ద కుమారుడైన ఆశిష్ కుమార్ వయసు 24 సంవత్సరములు వృత్తి ప్రైవేట్ జాబు గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ మందులు వాడిన తగ్గకపోవడంతో మనస్థాపం చెంది ఒకటో తేదీ నాడు మధ్యాహ్నం మూడు గంటలకు టాబ్లెట్ తీసుకువస్తానని చెప్పి రూము నుండి బయటకు వెళ్ళినాడు తిరిగి ఇంటికి రాలేదు. వడ్డియారం రైల్వేటేషన్ సమీపంలో రెండవ తేదీ నాడు డంపు యాడు పక్కన మృతుడు తన ఆరోగ్యం బాగాలేదందున కానుగు చెట్టుకు తాడుతో తనే ఉరి వేసు కొని చనిపోయినాడు. ఇట్టి విషయంలో మృతిని తండ్రి శివ బహదూర్ ఫిర్యాదు మేరకు బిక్య నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడం అయినది.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించం

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**నల్లగొండ టౌన్**
బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి నాయకుల మాటల్లో స్పష్టత లేదని,బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.పట్టణంలోని రత్న ఫంక్షన్లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,బిజెపి నాయకులుఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ జాబితాలో ముస్లింలను కలిపినారు అని వంకతో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు తమ వైఖరి మార్చుకోకపోతే వారి పర్యటనలను ఆడుకుంటామని హెచ్చరించారు.బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఆగస్టు రెండో వారంలో సడక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రిజర్వేషన్ల విషయంలో చర్చించడానికి బిజెపి నాయకులు రావాలని, హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలోకి వచ్చిన కూడా ఏమీ లేదని, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నైనా చర్చించుకుందాం అని సవాల్ విసిరారు. అవసరమైతే హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజీ కూడా బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు.రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ సి ఐ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపడం హర్షనేమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాసోజు విశ్వనాథం,నేలపట్ల సత్యనారాయణ, నాయకులు చోల్లేటి రమేష్, గోపాలకృష్ణ, ఆదినారాయణ,కేసబోయిన శంకర్ ముదిరాజ్, నల్ల మధు యాదవ్, లాలయ్య, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దళిత రత్న అవార్డులు ప్రధానం



**శేరిలింగంపల్లి..** హైదర్ నగర్ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఏర్పుల శ్రవణ్ కుమార్, ఐసిఐసిఐ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ ఇన్చార్జి బేగరి నరసింహ లకు దళితరత్న అవార్డులను వారు ఆదివారం అందుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా ఈ అవార్డులను వారికి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ ఏర్పుల శ్రవణ్ బేగరి నరసింహులు ఉద్యోగం చేస్తూ తమ వంతు సామాజిక బాధ్యతగా తన తోటి సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని సంకల్పంతో తాము అనుభవించిన కష్టాలు బాధలు ఇతరులు పడకూడదన్న ఉద్దేశంతో వారు చేస్తున్న ఉద్యోగంతో పాటు వారి సామాజిక వర్గానికి ఎల్లవేళలా తమకు తోచిన సహాయని చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ మేరకు వారి సామాజిక సేవను గుర్తించి దళిత రత్న అవార్డులను వారికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్ కుసుమ భోగరాజు కల్పగురి శ్రీనివాస్ కొండూరి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...



## అందుకే పాదయాత్ర చేస్తున్నాం మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు




**నిజామాబాద్:** స్థానికల సంస్థల ఎన్నికలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వే ఆధారంగా స్థానిక ఎన్నికల్లో గెలిచే వారికే సీట్లు ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవులు ఇస్తామని ఉద్ఘాటించారు. కొత్త వారు వచ్చినా పాత నేతలకు పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను కాపాడు కునే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. (ఆదివారం) నిజామా బాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడార.పాలనలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై అధ్యయనం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలతోనే పాదయాత్ర ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఈ పాదయాత్రపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు రాతలు రాస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు చేస్తున్నామని ఉద్ఘాటించారు మహేష్ కుమార్ గౌడ్.మాజీ సీఎం కేసీఆర్ అప్పులు చేసి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్‌వి కుల రాజకీయాలని ఆక్షేపించారు. బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా ఎల్లో జర్నలిజం నడిపిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలో ఉండగా ఏనాడైనా బీసీల గురించి కవిత మాట్లాడారా అని మహేష్ కుమార్ గౌడ్ నిలదీశారు.

## నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి వారికి ఉన్న జ్ఞానానికి నా జోహార్లు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి




**హైదరాబాద్ :** నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి వారికి ఉన్న జ్ఞానానికి నా జోహార్లు అని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్ళు, బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి, రాధాకృష్ణ ఏం మాట్లాడుతున్నారో వారు అదే మాట్లాడుతున్నారు అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఉపయోగించిన పదాలను రేవంత్ రెడ్డి, రాధాకృష్ణ ఉపయోగించారు. వాళ్ళు ఉపయోగించిన పదాలను కవిత వల్లెవేస్తున్నారు. నల్గొండ జిల్లాలో 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపుకు నేను భాధ్యత అయితే ఓటమికి నేను భాధ్యుడను. పార్టీ అంతిమంగా ఫైనల్. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు. నేను పార్టీకి సైనికుడిని. నేను కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశాను. వారి గురించి చర్చ రాలేదని నేను చెప్పాను. వారి గురించి మాట్లాడటం వృధా అని చెప్పాను అంతే. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశంపైనే చర్చించాము. కేసీఆర్ లేకపోతే ఎవరం లేము. అందులో ఎలాంటి సందేహం లేదు. నేను చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన.. కానీ కొంతమంది గెలవలేదు కదా. కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి రాలేదు. నేను చూడలేదు నేను చూసిఉంటే స్పందించేవాడిని అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి : కేటీఆర్




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తు న్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 50వేల మంది కార్యకర్తల సభ్య త్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీహిల్స్ నియోజకవర్గమని.. ఉప ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయ న్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూల్చు తున్నదని మండిపడ్డారు.సీఎం రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నాడని.. హైదరాబాద్‌లో రేవంత్, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని.. ఇలా చెప్పుకుంటే పోతే కాంగ్రెస్ నేతల ఇండ్లన్నీ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోనే ఉన్నాయన్నారు. కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా, మరొక్కసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతలంతా వచ్చి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని, రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలిచిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయని.. మళ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసినా, ఉన్న పథకాలన్నీ పోతాయన్నారు. కాంగ్రెస్ మోసానికి తెలంగాణ ప్రజలు అంగీకరించారని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్ర సమితిని ఓడించడమేనన్నారు. అందుకే ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు తాను ఒక్కటే చెబుతున్నానని.. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం వద్దని.. గెలుస్తామని ఇంట్లో ఉండకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినా మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ పార్టీని వీడలేదని.. ఉపఎన్నిక గెలిచి మాగంటి గోపీనాథ్ అంకితమివ్వాలన్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై కీలక భేటీ ఎందుకంటే



**హైదరాబాద్, ఆగస్ట్ 03:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవకతకలపై జస్టిస్ పీసీ ఘోష్ అందించిన నివేదికపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన ఆదివారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి ముగ్గురు ఉన్నతాధికారుల కమిటీ హాజరైంది. తెలంగాణ కేబినెట్‌కు అందించాల్సిన కాళేశ్వరం నివేదికపై ఈ కమిటీ చర్చిస్తుంది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని సచివాలయంలో కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో కాళేశ్వరంపై ఈ కమిటీ అందించే నివేదికపై చర్చించనున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలల పాటు ఈ కమిషన్ విచారించింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులోభాగంగా ఈ కమిటీ ఈరోజు.. అంటే ఆదివారం సమావేశమైంది. ఈ కమిటీ ఇచ్చే నివేదికపై రేపు.. అంటే సోమవారం కేబినెట్ భేటీలో ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది.

## కర్షకుల కన్నెర్ర జాతీయ రహదారిపై కొడంగల్ భూ నిర్వాసితుల రాస్తారోకో



**నారాయణపేట :** కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులు ఆదివారం జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. భూములకు బేసిక్ ధర నిర్ణయించేందుకు కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కాట్రేపల్లి, ఎర్నాగానిపల్లి, కాచ్‌వార్ గ్రామాల రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మక్తల్, ఊట్కూర్ మండల కేంద్రాల్లో రైతులు ప్రధాన రహదారులపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల నిరసనలో అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు. లగచర్ల రైతులకు ఇస్తున్న పరిహారమే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌కు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కాట్రేపల్లి నుంచి నారాయణపేట జిల్లాలోని కాన్కుర్తి గ్రామం వరకు ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని, ఎత్తిపోతల వల్ల భూములు కోల్పోతున్న రైతులకు, మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించిన తర్వాతనే, భూ సేకరణ చేపట్టాలని కోరారు.రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా, రైతులకు తెలియకుండానే రైతుల పొలాల్లోకి వచ్చి సర్వేలు చేయడం, రైతుల వద్ద అవార్డు కాపీలపై బలవంతంగా సంతకాలు చేయాలని ఇబ్బందులకు గురి చేయడం దారుణమని ఆరోపించారు. భూముల కోల్పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా న్యాయమైన పరిహారం వస్తే తప్ప, భూములు ఇవ్వబోమని స్పష్టం చేశారు. రాస్తారోకో వల్ల ఇరువైపుల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## యూట్యూబ్‌లో పెట్టిన పాటలు కాజేస్తూ. రూ.10లక్షలు ఇవ్వాలంటూ బ్లాక్‌మెయిల్




**బంజారాహిల్స్, ఆగస్టు 3 :** యూట్యూబ్‌లోని పాటలను తస్కరించడంతో పాటు రూ.10 లక్షలు ఇవ్వాలంటూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని జవహర్ కాలనీలో నివాసం ఉంటున్న రమావత్ విజయ్‌కుమార్ అనే యువకుడు బంజారా, గిరిజన ప్రాంతాలకు చెందిన జానపద గీతాలు పాడుతూ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తుంటారు. అతడి యూట్యూబ్ చానెల్‌కు సుమారు 10 లక్షల మంది వ్యూయర్స్ ఉన్నారు.కాగా విజయ్‌కుమార్ యూట్యూబ్ చానెల్‌లో పెట్టిన సాంగ్స్‌ను మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి డౌన్‌లోడ్ చేసుకుని ఎలాంటి అనుమతులు లేకుండా తన యూట్యూబ్ చానెల్‌లో పోస్ట్ చేసుకుంటూ డబ్బులు దండుకుంటున్నాడు. దీంతో పాటు తనవే ఒరిజినల్ సాంగ్స్ అని, రమావత్ విజయ్‌కుమార్ పెట్టిన సాంగ్స్ తనవే అంటూ యూ ట్యూబ్ నిర్వాహకులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ క్రమంలో మూడు పాటలను ఇదే విధంగా కాజేయడంతో పాటు యూట్యూబ్‌లో నుంచి బ్లాక్ చేయించాడు. దీంతో అతడి ఫోన్ నెంబర్‌ను తీసుకున్న విజయ్‌కుమార్ ఫోన్ చేయగా గుర్తుతెలియని వ్యక్తి దుర్భాషలాడాడు. తనకు రూ. 10 లక్షలు ఇస్తేనే పాటలు పెట్టకుండా ఉంటానని, విజయ్‌కుమార్ మీద యూట్యూబ్ నిర్వాహకులకు ఇచ్చిన ఫిర్యాదులు వెనక్కి తీసుకుంటానంటూ బ్లాక్‌మెయిల్ చేశాడు. ఈ మేరకు బాధితుడు రమావత్ విజయ్‌కుమార్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 308(2),352(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంట్రాక్టర్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు

## కేసీఆర్‌పై మంత్రి వివేక్ ధ్వజం



**సిద్దిపేట జిల్లా:** కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చిన తర్వాత అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి హెచ్చరించారు. జస్టిస్ పీసీ గోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణలో సాగునీటి కోసమని రూ.36 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల నిర్మించామని ఉద్ఘాటించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమీషన్‌ల కోసమే ఈ ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని ఆరోపించారు మంత్రి వివేక్ వెంకట స్వామి.లక్ష కోట్లు ఖర్చు చేశారు కానీ ఇప్పటివరకు కాళేశ్వరం నుంచి 70 టీఎంసీల నీళు పంపు చేసిన నీళ్లు కూడా వృథా అయ్యాయని విమర్శించారు. ఇవాళ (ఆదివారం) గజ్వేల్‌లో రేషన్ కార్డుల పంపిణీ అనంతరం మీడియాతో మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడారు. కేవలం కాంట్రాక్టర్లను ధనికులు చేయడానికి మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు. మల్లన్నసాగర్‌కు ఎల్లంపల్లి నుంచి నీరు వస్తున్నాయని వివరించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో నిర్మించామని గుర్తుచేశారు. తెలంగాణలో 15 లక్షల ఎకరాలకు ఎల్లంపల్లి నుంచి సాగు నీరు వచ్చేదని.. అలాంటి ఎల్లంపల్లి ప్రాజెక్టును కాళేశ్వరంలో కలిపారని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ ఫెయిల్ అయిందని మండిపడ్డారు.వంద మీటర్లు పంపింగ్ చేయాలంటే రూ.4 వేల కోట్లు అవసరని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకట స్వామి. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం'ఒక్క రేషన్ కార్డు ద్వారా ఎంతమంది ఏ ఏ స్కీములు తీసుకున్నారో తెలుస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించాం. కాంగ్రెస్‌ను ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. 10 వేల ఇళ్లు సిద్దిపేట జిల్లాకు అమలు అయ్యా యి. గజ్వేల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. సిద్దిపేట జిల్లాలో 2 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీగా ఇస్తు న్నాం, రూ. 12 వేల కోట్లతో సన్న బియ్యం ఇస్తున్నాం. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల వరకు పెంచాం. సుమారు రూ.9 వేల కోట్లతో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తాం.సిద్దిపేట జిల్లాలో రూ.36 కోట్లతో స్కూళ్ల మరమ్మతు చేశాం. సిద్దిపేట జిల్లాలో 3967 నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నాం. 88 వేల మంది రైతు లకు సుమారు రూ.100 కోట్లు రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. సుమారు 41 వేల మందికి గ్యాస్ స్కీమ్ అమలు చేశాం' అని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు.

## కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బడంగ్‌పేట :** తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్మతున్నారన్నారని ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కేసీఆర్ సహకారంతో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పెద్ద పీట వేశామని పేర్కొన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో సీసీ కెమెరాలనుఆమె ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా, 24గంటలు నిఘా నేత్రంగా పనిచేస్తుందన్నారు. శాంతి భద్రతల విషయంలో సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా నిందితులను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.తీర్పులను వెలువరించడానికి పుటేజీలు కీలకంగా మారుతున్నాయన్నారు. ప్రతి కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముంపు ప్రాంతాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న లక్ష్యంతో ఎస్ఎన్‌డీపీ నాలాలను ఏర్పాటు చేశామని వివరించారు. మహేశ్వరం నియోజక వర్గం అభివృద్ధికి కేసీఆర్ నాడు అన్ని మున్సిపాలిటీలకు రెండు వందల కోట్లు కెటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను రద్దు చేసిందని విమర్శించారు. రద్దు చేసిన నిధులను ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, గట్టు మైపాల్, సంతోష్ కుమార్, కర్రె బల్వంత్, శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, భాస్కర్ ఉన్నారు.

## కవిత గురించి మాట్లాడటం వృథా



**సూర్యాపేట:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకుమాజీ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తన ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితకు ఉన్న జ్ఞానానికి జోహార్లు అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్లు, బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని చూస్తున్న వారు ఏం మాట్లాడుతున్నారో.. కవిత అదే మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ శత్రువులు ఉపయోగించిన పదాలను కవిత వల్లె వేస్తున్నారని ఆక్షేపించారు. (ఆదివారం) సూర్యాపేటలోని తన కార్యాలయంలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.నల్గొండ జిల్లాలో జరిగిన 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపునకు తాను బాధ్యత అయితే ఓటమికి తాను బాధ్యుడనని.. పార్టీ అంతిమంగా ఫైనల్ అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ అని ఎద్దేవా చేశారు. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారని విమర్శించారు. తాను పార్టీకి సైనికుడునని ఉద్ఘాటించారు. తాను కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశానని గుర్తుచేశారు. కవిత గురించి మాట్లాడటం వృథా అని విమర్శించారు. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపైనే చర్చించామని క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్ లేకపోతే ఎవరూ లేమని, అందులో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. తాను చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కవిత ఉపయోగించిన పదాలను రేవంత్ రెడ్డి, రాధాకృష్ణ ఉపయోగించారు. వాళ్ళు ఉపయోగించిన పదాలను కవిత వల్లెవేస్తున్నారు. నల్గొండ జిల్లాలో 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపుకు నేను భాధ్యత అయితే ఓటమికి నేను భాధ్యుడను. పార్టీ అంతిమంగా ఫైనల్. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు.నేను పార్టీకి సైనికుడిని. నేను కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశాను. వారి గురించి చర్చ రాలేదని నేను చెప్పాను. వారి గురించి మాట్లాడటం వృథా అని చెప్పాను అంతే. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశంపైనే చర్చించాము. కేసీఆర్ లేకపోతే ఎవరం లేము. అందులో ఎలాంటి సందేహం లేదు. నేను చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన.. కానీ కొంతమంది గెలవలేదు కదా. కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి రాలేదు. నేను చూడలేదు నేను చూసిఉంటే స్పందించేవాడిని అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.కానీ కొంతమంది గెలవలేదు కదా అని ప్రశ్నించారు. కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదని చెప్పుకొచ్చారు. తాను చూడలేదని, తాను చూసి ఉంటే స్పందించేవాడనని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

## తేజస్వి యాదవ్‌కు ఎన్నికల కమిషన్ నోటీసు



**న్యూఢిల్లీ:** బిహార్ ఎన్నికల జాబితా నుంచి తన పేరు తొలగించారంటూ ప్రకటించిన ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ కు ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నోటీసు జారీ చేసింది. తేజస్వి తన వాదనను నిరూపించుకోవాలని ఆ నోటీసులో కోరింది. శనివారంనాడు మీడియా సమావేశంలో ఆర్జేడీ నేత చూపించిన ఓటర్ ఐడీ అధికారికంగా జారీ చేసినది కాదని తెలిపింది.ఓటరు లిస్ట్‌లో తన పేరు చేర్చలేదని యాదవ్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. నిజానికి ఆయన పేరు సీరియల్ నెంబర్ 416లో పోలింగ్ స్టేషన్ 204లో ఉందని తెలిపింది. పోలింగ్ బూత్ పాట్నాలోని బిహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీ లైబ్రరీలో ఉందని, నెంబర్0456228 అని పేర్కొంది.కాగా, పాట్నా జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆదివారంనాడు రాసిన లేఖను కూడా ఈసీ ప్రస్తావించింది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తేజస్వి చూపించిన ఓటర్ ఐడీ 916120పై ప్రాథమిక విచారణ జరుపగా అది అధికారికంగా జారీ చేసిన కార్డు కాదని అధికారులు అభిప్రాయపడినట్టు తెలిపింది. ఆ దృష్ట్యా తేజస్వి మీడియా సమావేశంలో చూపించిన ఐడీ కార్డు, ఒరిజినల్ కార్డుతో సహా వివరాలు అందజేయాలని, తద్వారా విచారణ నిర్వహిస్తామని ఈసీ ఆ నోటీసులో పేర్కొంది. కాగా, ఈ వివాదానికి సంబంధించి తేజస్విపై బీజేపీ విమర్శలు గుప్పించింది. రెండు ఓటర్ల కార్డులు కలిగి ఉండటం ద్వారా తేజస్వి నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది. 2020 పోల్ అఫిడవిటిట్‌లో తేజస్వి చూపించిన ఓటర్ ఐడీ, శనివారంనాడు చూపించిన ఓటర్ ఐడీ ఒకటి కాదని బీజేపీ జాతీయ ప్రతినిధి సంబిత్ పాత్ర మీడియాకు తెలిపారు.

## కృష్ణుడ్ని సీఎం ప్రార్థించినప్పుడల్లా భారీగా వర్షాలు వరదలపై బీజేపీ మంత్రి వ్యాఖ్యలు

**జైపూర్:** భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బీజేపీ మంత్రి వింతగా వివరణ ఇచ్చారు. కృష్ణుడ్ని సీఎం ప్రార్థించినప్పుడల్లా భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ఆ తర్వాత శాంతించాలని వరుణ దేవుడ్ని కోరుతున్నారని అన్నారు. దీంతో ఆ బీజేపీ మంత్రిపై విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ పాలిత రాజస్థాన్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బార్మర్ జిల్లాలోని బలోత్రా ప్రాంతం జలమయమైంది. పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత నీరు కూడా ఇళ్లు, పొలాల్లోకి చేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కాగా, రాజస్థాన్ పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ మంత్రి కేకే విష్ణోయ్ శనివారం ఈ ప్రాంతాన్ని సందర్శించారు. దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న వరద, కలుషిత నీటి కష్టాల గురించి మీడియా ఆయనను ప్రశ్నించింది. దీనికి ఆయన వింతగా సమాధానం ఇచ్చారు.



'బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మనం మాట్లాడుతున్న బార్మర్-బలోత్రా జిల్లాలో ఇంద్రుడు చాలా ఉదారంగా ఉంటాడు. మన ముఖ్యమంత్రి భరత్‌పూర్‌లో శ్రీకృష్ణుడిని ప్రార్థించినప్పుడల్లా, ఇక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. ప్రజలు తమ జీవితాలను కొనసాగిం చగలిగేలా వర్షాన్ని తగ్గించమని ముఖ్యమంత్రి ఇంద్రుడిని అభ్యర్థించాల్సి వస్తుంది' అని అన్నారు. మరోవైపు మంత్రి విష్ణోయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. మానవుల వల్ల జరిగే సంక్షోభానికి దేవుళ్లపై బాధ్యతను నెట్టడం హాస్యాస్పదమని కాంగ్రెస్ ఎమ్మెల్యే హరీష్ చౌదరి విమర్శించారు. అసలు సమస్యను పక్కదారి పట్టించడమే కాకుండా, ప్రభుత్వం దానిని పరిష్కరించలేదని, దేవుడికి ప్రార్థనలు మాత్రమే సహాయపడతాయని మంత్రి అనడం విడ్డూరంగా ఉందన్నారు.

## 4న ఆటోలు బంద్ ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే




**హిమాయత్‌నగర్, ఆగస్టు 3 :** ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజాహిద్ హష్మి అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంకు బదులు సంపూర్ణ మద్యపాన నిషేదం విధించడంతో పాటు ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల14న ఒక రోజు జరిగే ఆటో బందలో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఆదివారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచితంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిం చడం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలను పోషించులేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు జీవన భృతి ఇవ్వడంతో పాటు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు ప్రమాదాలు, హత్యలు, నేరాలు, మహిళలు, యువతులపై వేధింపులు, దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు డీలర్లు, ఆటో ఫైనాన్షియర్లు కుమ్మకై కొత్త ఆటోలను అధిక ధరలకు విక్రయిం్తున్నారని, ఆటో బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై పి.డి.యాక్ట్ చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆటో జేఏసీ నేతలు మహ్మద్ లతీఫ్, షరీఫ్, యాహియా, సలీం, షేక్ అమీర్ పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేసిన మాజీ కేంద్రమంత్రి చిదంబరం

**న్యూఢిల్లీ:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పీ చిదంబరం తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సంబంధించి ఆయన విమర్శలు గుప్పించారు. రాష్ట్రాల ఎన్నికల నిర్మాణం, ఓటరు సరళిని మార్చేందుకు ఈసీ ప్రయత్నిస్తోందని.. ఇది అధి కార దుర్వినియోగంగా ఆరోపించారు. దీన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా వ్యతిరేకించాలన్నారు. బిహార్‌లో 65లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని.. తమి ళనాడులో 6.5లక్షల మంది ఓటర్లు పెరుగడం ఆందోళనరమైన చర్యని, చట్టవిరుద్ధమని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.ప్రజలు శాశ్వతంగా వలస వచ్చారని చెప్పడం వలన కార్మికులను అవమానించడమేనని.. తమిళనాడు ప్రజలు ప్రతి నిధులను ఎన్నుకునే హక్కులో ప్రత్యక్ష జోక్యమన్నారు. ఛత్‌పూజ వంటి పండుగల సమయాల్లో వసల కార్మికులు తమ సొంత రాష్ట్రానికి తిరిగి రాగలిగినప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో తిరిగి రాలేరా? అన్న ప్రశ్నను ఆయన లేవనెత్తారు. చిదంబరం ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేస్తూ.. శాశ్వత, చట్టబద్ధమైన నివాసం ఉంటేనే ఏ వ్యక్తినైనా ఓటరు జాబితాలో చేర్చవచ్చు న్నారు. వలస కార్మికుల నివాసం బీహార్, వారి సొంత రాష్ట్రంలో ఉంటే, వారిని తమిళనాడులో ఓటర్లుగా



ఎలా చేర్చగలరని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఉద్దేశపూర్వకంగా రాష్ట్రాల ఎన్నికల గుర్తింపు, మోడల్‌ను మార్చడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం అంశంపై ప్రతిపక్షం పార్లమెంటులో నిరసన తెలుపుతోందని.. దానిపై చర్చకు డిమాండ్ చేస్తోందన్నారు. ఎన్నికల కమిషన్ ఈ ప్రవర్తన ప్రజాస్వామ్యానికి ముప్పు అని దీన్ని విస్మరించ లేమన్నారు. రాజకీయంగా, చట్టపరమైన రంగాల్లో పోరాడాలని ఆయన దీనిని విస్మరించలేము. ఈ పోరాటం రాజకీయంగా, చట్టపరంగా పోరాడాలన్నారు. ప్రతి భారతదేశ పౌరుడికి శాశ్వత నివాసం ఉన్న ఏ రాష్ట్రంలోనైనా నివసించడానికి, పని చేయడానికి హక్కు ఉందని, స్పష్టంగా సరైందేనన్నారు. బీహార్ ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న లక్షల మంది వ్యక్తులు రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారని, కావున వారిని మినహాయించాలని ఈసీ ఎలా నిర్ణయానికి వచ్చింది అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ఒక రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారనే నిర్ధారణకు రాక ముందే, ప్రతి కేసుపై సమగ్ర విచారణ నిర్వహించకూడదా? ఓటుహక్కు తొలగింపు అనేది తీవ్రమైన సమస్యని.. అందుకే సుప్రీంకోర్టు ఆయా పిటిషన్లను విచారిస్తోందన్నారు. చిదంబరం సోషల్ మీడియా పోస్టను తమిళనాడు సీఎం కార్యాలయాన్ని ట్యాగ్ చేశారు. అయితే, తమిళనాడు ఓటరు జాబితాలో వలస కార్మికులను చేర్చడంపై అధికార డీఎంకేతో పాటు ప్రాంతీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## కుమార్తె, ఇద్దరు అబ్బాయిలతో కలిసి భర్తను హత్య చేసిన భార్య



**గౌహతి:** ఒక మహిళ, ఆమె కుమార్తెకు ఇద్దరు అబ్బాయిలతో సంబంధం ఉన్నది. ఈ నేపథ్యంలో వారంతా కలిసి మహిళ భర్తను హత్య చేశారు. గుండెపోటు వల్ల చనిపో యినట్లు నమ్మించేందుకు ప్రయత్నించారు. అయితే మృతదేహం పై గాయాలు ఉండటంతో హత్యగా నిర్ధారణ అయ్యింది. అస్సాంలోని దిబ్రుగఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూలై 25న లాహౌన్ గావ్‌లోని బోర్బరువా ప్రాంతానికి చెందిన ఉత్తమ్ గొగోయ్ గుండెపోటుతో మరణించినట్లు అతడి సోదరుడికి సమాచారం అందింది. దీంతో అతడు వెంటనే ఆ ఇంటికి వెళ్లాడు.కాగా, మరణించిన ఉత్తమ్ చెవిపై గాయం ఉండటాన్ని సోదరుడు గమనించాడు. గుండెపోటుతో చనిపోతే చెవి ఎలా తెగుతుందని ప్రశ్నించాడు. అయితే తమ ఇంట్లో దోపిడీ జరిగిందని, దొంగల దాడిలో ఉత్తమ్ మరణించినట్లు అతడి భార్య బాబీ సోనోవాల్, కూతురు మాటమార్చారు. దీంతో అనుమానించిన మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.మరోవైపు పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. ఉత్తమ్ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించారు. దాడి వల్ల అతడు మరణించినట్లు రిపోర్ట్‌లో తేలింది. ఈ నేపథ్యంలో మృతుడి భార్య బాబీ, 9వ తరగతి చదువుతున్న ఆమె కుమార్తెను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.కాగా, తన బాయ్ ఫ్రెండ్స్‌తో కలిసి తండ్రిని హత్య చేసినట్లు మృతుడి కుమార్తె పోలీసుల ముందు అంగీకరించింది. ఈ నేపథ్యంలో ఇద్దరు అబ్బాయిలను కూడా అదుపులోకి తీసుకున్నారు. కుమార్తెతో పాటు ఆమె తల్లి బాబీతో కూడా ఆ అబ్బాయిలకు సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.


## ప్రియుడితో కలిసి భర్తను చంపిన మహిళ

**న్యూఢిల్లీ:** ఒక మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. మృతదేహాన్ని కాలువలో పడేశారు. ఆ తర్వాత భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఏడాది తర్వాత అసలు విషయం బయటపడింది. దేశ రాజధాని ఢిల్లీలోని అలీపూర్‌లో నివసించే 42 ఏళ్ల ప్రీతమ్ ప్రకాష్ నేరస్తుడు. అతడిపై పదికి పైగా కేసులు నమోదయ్యాయి. 34 ఏళ్ల సోనియాను 20 సంవత్సరాల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. 16 ఏళ్ల కుమారుడితోపాటు ఇద్దరు కుమార్తెలు వారికి ఉన్నారు.కాగా, నాలుగు కేసుల్లో నేరస్తుడు, క్యాబ్ డ్రైవర్ అయిన 28 ఏళ్ల రోహిత్‌తో సోనియాకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భర్త వేధింపులు, అతడి నేర ప్రవర్తన భరించలేక హత్య చేయాలని వారిద్దరూ ప్లాన్ వేశారు. 2024 జూలై 5న హర్యానాలోని సోనిపట్‌లో సోదరి ఇంట్లో ఉన్న సోనియాను ఢిల్లీకి తెచ్చేందుకు ప్రీతమ్ అక్కడకు వెళ్లాడు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య గొడవ జరుగడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో తన భర్తను హత్య చేయాలని సోదరి మరిది విజయ్‌కు రూ.50,000 ఇచ్చింది.మరోవైపు కొంతసేపటి తర్వాత ప్రీతమ్ మళ్లీ అక్కడకు వచ్చాడు. తనతో రావాలని భార్యను బతిమాలాడు. దీంతో సోదరి ఇంట్లో



ఉండమని చెప్పింది. ఆ రాత్రి టెర్రస్‌పై సోనియా నిద్రించింది. ఇంట్లో నిద్రించిన ప్రీతమ్‌ను విజయ్ హత్య చేశాడు. సమీపంలోని కాలువలో మృతదేహాన్ని పడేశాడు. ఈ వీడియోను సోనియాకు పంపాడు. ఆ తర్వాత దానిని డిలీట్ చేశాడు.కాగా, ప్రీతమ్ హత్య తర్వాత సోనియా ఢిల్లీ చేరుకున్నది. 2024 జూలై 20న భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే అతడి గురించి ఏమీ తెలియలేదు. కొన్ని రోజుల తర్వాత ప్రీతమ్ ఆటోను రూ.4.5 లక్షలకు సోనియా అమ్మేసింది. అలాగే భర్త మొబైల్ ఫోన్‌ను ప్రియుడు రోహిత్‌కు ఇచ్చింది. అయితే కొంతకాలం పాటు అతడు దానిని వినియోగించలేదు.మరోవైపు కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని హర్యానా పోలీసులు గుర్తించారు. అయితే అది ఎవరితో అన్నది తెలియలేదు. ఇటీవల ప్రీతమ్ మొబైల్ ఫోన్‌ను సోనిపట్‌లో వినియోగిస్తున్నట్లు తాజాగా ఢిల్లీ పోలీసులు గుర్తించారు. దీంతో ట్రేస్ చేసి రోహిత్‌ను అరెస్ట్ చేశారు.కాగా, తనతో వివాహేతర సంబంధం వల్ల భర్త ప్రీతమ్‌ను సోనియా హత్య చేయించిందని రోహిత్ తెలిపాడు. దీని కోసం విజయ్‌కు ఆమె డబ్బులు ఇచ్చిందని చెప్పాడు. దీంతో సోనియాను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న విజయ్ కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. హత్య జరిగిన ఏడాది తర్వాత ఈ కేసును ఛేధించినట్లు వెల్లడించారు.

## పోలీస్ అధికారి ఇంట్లోకి వరద నీరు.



**లక్నో:** పోలీస్ అధికారి ఇంట్లోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో చేసేదేమీ లేక ఆ నీటిలో పవిత్ర స్నానమాచరించారు. అలాగే పూజలు చేసి గంగా హారతి ఇచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. భారీ వర్షాలకు ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమున నదులు పొంగి ప్రవహించాయి. దీంతో అనేక లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. పలు ఇళ్లను వరద నీరు ముంచెత్తింది.కాగా, సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రదీప్ నిషాద్ ఇంట్లోకి కూడా వరద నీరు ప్రవేశించింది. దీంతో ఆయన వినూత్నంగా స్పందించారు. తన ఇంటి వద్దకు వచ్చిన గంగా ప్రవాహానికి పూలు, పాలు అర్పించి పూజలు చేశారు. ఆ తర్వాత నడుం లోతున ఇంట్లోకి చేరిన నీటిలో పవిత్ర స్నానమాచరించారు. అలాగే గంగా హారతి ఇచ్చారు.మరోవైపు పోలీస్ అధికారి చంద్రదీప్ నిషాద్ ఈ వీడియో క్లిప్స్‌ను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. దీంతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. కొంతమంది ఆయన భక్తిని ప్రశంసించగా, మరికొందరు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఈ గంగా తల్లి ఒక పేద వ్యక్తి ఇంటికి వస్తే మొత్తం ఇంటిని నాశనం చేస్తుంది. ఇది చాలా బాధాకరం' అని ఒకరు వ్యాఖ్యానించారు. 'ఇలాంటి నిస్సహాయత, అవినీతితో జీవించడాన్ని మన భారతీయులు నేర్చుకుంటారు. రాబోయే 5,000 సంవత్సరాలలో కూడా పరిస్థితి ఏమీ మారదు' అని మరొకరు విమర్శించారు.

## తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే ప్రశ్నకు శశిథరూర్ ఏంచెప్పారంటే

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచదేశాల్లో ఎండగట్టేందుకు అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని పంపాలని మోదీ ప్రభుత్వం అనుకున్నప్పుడు శశిథరూర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. పార్టీని సంప్రదించకుండా శశిథరూర్‌ను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.జగదీప్ ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవల విడుదలైంది. దీంతో తదుపరి ఉప రాష్ట్రపతి ఎవరవుతునారనే ఆసక్తి కరమైన చర్చ జరుగుతోంది. పలువురి పేర్లు సైతం వినపడుతున్నాయి. సంఖ్యా పరంగా బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే నామినేటెడ్ అభ్యర్థికే విజయావకాశాలు బలంగా ఉన్నాయని, అయితే ఈ ప్రక్రియలో విపక్షాలను అధికార పార్టీ సంప్రదించే అవకాశాలు ఉండొచ్చని వినిపిస్తోంది.దీనిపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌ను మీడియా ఆదివారంనాడు ప్రశ్నించినప్పుడు ఫలితం అందరికీ తెలిసినదేనని, అధికార బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకే అనుకూలంగానే ఫలితం రావచ్చని ఆయన సమాధానమిచ్చారు. 'అధికార పార్టీ నామినేట్ చేసిన వ్యక్తికే ఉప రాష్ట్రపతి పదవి దక్కుతుందని అందరికీ తెలిసిన విషయమే. సభ్యుల లెక్కలు మనకు తెలిసినవే' అని అన్నారు. విపక్షాలను సంప్రదించే అవకాశాలపై అడిగినప్పుడు, అదెవరు చెప్పగలరు? సంప్రదిస్తారనే ఆశిస్తున్నామని చెప్పారు.శశథరూర్ కాంగ్రెస్ పార్టీకి దూరమవుతూ బీజేపీకి దగ్గరవుతున్నారనే ప్రచారం కొద్దికాలంగా జరుగుతోంది. అందుకు బలంచేకూర్చే ఆసక్తికర పరిణామాలు కూడా చోటుచేసుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచదేశాల్లో ఎండగట్టేందుకు అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని



పంపాలని మోదీ ప్రభుత్వం అనుకున్నప్పుడు శశిథరూర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. పార్టీని సంప్రదించకుండా శశిథరూర్‌ను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. శశిథరూర్ సైతం యుఎస్ పర్యటనలోనూ, ఇతర దేశాల్లో పర్యటన జరిపిన సమయాల్లోనూ మోదీ సమర్ధతను ప్రశంసించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు శశిథరూర్ గ్లోబల్ డిప్లొమేట్‌గా, కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. అయితే, గత వారంలో ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు కాంగ్రెస్ తరఫు వక్తగా శశధరూర్‌ను పార్టీ దూరంగా ఉంచింది.కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నిక రాష్ట్రపతి ఎన్నికలా ఉండదని, రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియలో రాష్ట్ర అసెంబ్లీలు కూడా పాల్గొంటాయని, ఉపరాష్ట్రపతిని మాత్రం కేవలం పార్లమెంటు సభ్యులే ఎన్నుకుంటారని శశిథరూర్ వివరించారు. సంఖ్యాపరంగా ఎన్డీయేకు గెలుపు అంచులోనే ఉందని, అయినప్పటికీ ఈ ప్రక్రియలో భాగంగా విపక్షాలను సంప్రదించే అవకాశాలు ఉండొచ్చని తాను ఆశిస్తున్నానని చెప్పారు.సెప్టెంబర్ 9న ఎన్నికఉపరాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9న జరుగనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని విపక్షం ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపే అవకాశం ఉంది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే సైతం ఉమ్మడి అభ్యర్థిని పోటీకి దింపనుంది. ఎన్నిక అనివార్యమైతే సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొంటారు. రాజ్యసభ నామినేడెడ్ సభ్యులకు సైతం ఓటు వేసే అర్హత ఉంటుంది. ఆ ప్రకారం రాజ్యసభకు ఎన్నికైన 233 మంది, 12 మంది నామినేటెడ్ సభ్యులు, లోక్‌సభలోని 543 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొంటారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..